www.hamsakalam.com

PRGI TGTEL/26/A3129

# హంస కలం వార్త

సంచలన తెలుగు దినపత్రిక

HAMSAKALAM VARTHA

ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి

మేడ్చల్ మల్కాజిగిరి | సెప్టెంబర్ 6 ఆదివారం 2026 | సంపుటి : 1 | సంచిక : 108 | పేజీలు : 8 | వెల రూ. 4.00/- | ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి

MEDCHAL ,MALKAJGIRI | SUNDAY AUGUST 6 2026 | VOL:1 | ISSUE: 108 | PAGES:8 | Rs. 4:00 | EDITOR:VADLA. Madhusudan chary








**నకిరేకల్, సెప్టెంబర్ 6:**

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి మాటల యుద్ధం వేడెక్కింది. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నకిరేకల్‌లో నిర్వహించిన 'ప్రగతి పాలన సభ'లో సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ శాసనసభకు హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలని, లేదంటే పదవికి రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. గజ్వేల్‌లో తేల్చుకుందామని వ్యాఖ్యానించారు.

**సిరిసిల్ల.. సిద్దిపేటే టార్గెట్**

బీఆర్ఎస్ బలంగా ఉన్న నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నెలాఖరులో సిరిసిల్లకు వెళ్లి కాంగ్రెస్ జెండా ఎగరేస్తానని, అనంతరం సిద్దిపేటపై దండయాత్ర చేస్తానని అన్నారు. బీఆర్ఎస్ నుంచి వచ్చే విమర్శలకు ఇకపై వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ 90 స్థానాల్లో విజయం సాధించి తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**'అసెంబ్లీకి రండి.. చర్చిద్దాం'**

కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు కలిసి అసెంబ్లీకి రావాలని సీఎం సవాల్ చేశారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, విద్య, సంక్షేమం తదితర అంశాలపై అసెంబ్లీ వేదికగా చర్చకు

## లక్కీ లాటరీ సీఎం రేవంత్‌ను కూల్చే రోజులు త్వరలోనే ఉన్నాయి: కేటీఆర్

**రేవంత్ ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అన్న కేటీఆర్**

**420 మోసాలకు గాను రేవంత్ 420 సార్లు రాజీనామా చేయాలని డిమాండ్**

**మంత్రులు కమీషన్ల కోసం కొట్టుకుంటున్నారని ఆరోపణ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ యువతకు స్కిల్ లేదనడానికి రేవంత్ రెడ్డికి ఏ అర్హత ఉందని, ఆయన స్వయంగా ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేసిన మోసాలపై బీఆర్ఎస్ నిర్వహించిన 'యువభేరి' సభలో పాల్గొన్న కేటీఆర్, కేవలం లక్కీ లాటరీ తగలడం వల్లే రేవంత్ సీఎం అయ్యారని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీనే గడగడలాడించిన తెలంగాణ యువశక్తికి రేవంత్ రెడ్డి ఓ లెక్కే కాదన్నారు. ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్ పేరిట పెద్ద పెద్ద మాటలు చెప్పిన కాంగ్రెస్ నేతలు,

(మిగతా 2వ పేజీలో..)



## కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి: పొన్నం ప్రభాకర్ డిమాండ్

**వెయ్యి రోజులుగా సభకు రాకుండా జీతం తీసుకుంటున్నారని ఆరోపణ**

**కేసీఆర్ వైఖరికి నిరసనగా 6న ఇందిరా పార్క్ వద్ద కాంగ్రెస్ మహా ధర్నా**

**సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని రాష్ట్ర రవాణా శాఖ



(మిగతా 2వ పేజీలో..)

## మంత్రివర్గంలోకి మహేశ్ గౌడ్.. కొత్త పీసీసీ చీఫ్ ఎవరు?

**ఈ నెలాఖరులోగా తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధం**

**మంత్రివర్గంలోకి పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ చేరిక దాదాపు ఖాయం**

**కొత్త పీసీసీ చీఫ్ రేసులో పొన్నం ప్రభాకర్, బలరాం నాయక్ పేర్లు**

**మంత్రి పదవుల కోసం పలువురు సీనియర్ నేతల గట్టి ప్రయత్నాలు**

**అసెంబ్లీ సమావేశాల తర్వాత ఢిల్లీలో అధిష్ఠానం తుది నిర్ణయం**

తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధమవుతోంది.

(మిగతా 2వ పేజీలో..)



## ఢిల్లీ మెట్రోలో ప్రధాని మోదీ సర్‌ప్రైజ్.. చిన్నారులతో సందడి

**ఢిల్లీ మెట్రోలో ప్రయాణించి ప్రయాణికులను ఆశ్చర్యపరిచిన ప్రధాని మోదీ**

**ఎస్ఆర్‌సీసీ శతాబ్ది ఉత్సవాలకు హాజరయ్యేందుకు మెట్రోలో ప్రయాణం**

**ప్రయాణంలో పాఠశాల విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చట్లు**

**తన ప్రసంగంలో "దిమాగీ నక్సల్" అనే పదాన్ని ఉపయోగించిన ప్రధాని**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం రాత్రి ఢిల్లీ మెట్రోలో ప్రయాణించి అందరినీ ఆశ్చర్యపరిచారు. శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ (ఎస్ఆర్‌సీసీ) శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొనేందుకు వెళ్తూ ఆయన మెట్రో మార్గాన్ని ఎంచుకోవడం విశేషం.

(మిగతా 2వ పేజీలో..)



హంస కలం వార్త

# బీఆర్ఎస్ కోటలపై కాంగ్రెస్ దండయాత్ర!

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధమని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం నష్టపోయిందని ఆరోపించిన ఆయన.. తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

రైతు.. మహిళ.. యువతకు ప్రాధాన్యం

రైతు రుణమాఫీ, రైతుభరోసా, ధాన్యం కొనుగోళ్లు, సన్నవడ్ల బోనస్, ఉచిత విద్యుత్ ద్వారా రైతులకు భారీగా ప్రయోజనం కల్పించామని రేవంత్‌రెడ్డి తెలిపారు. మహాలక్ష్మి, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను ప్రస్తావించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పారు.

సామాజిక న్యాయమే లక్ష్యం

బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పిస్తున్నామని సీఎం అన్నారు. పేదలు, బలహీన వర్గాలకు ప్రాధాన్యం ఇస్తూ పదవులు కేటాయిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో కుటుంబ సభ్యులు, బంధువులకే పదవులు దక్కాయని విమర్శించారు.

రూ.344.92 కోట్ల పనులకు శ్రీకారం

నకిరేకల్ నియోజకవర్గంలో మొత్తం రూ.344.92 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ఇందులో రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ఏరియా ఆసుపత్రిని ప్రారంభించారు. అలాగే రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, రూ.20 కోట్ల సమీకృత మండల కార్యాలయాల సముదాయం, రూ.9.85 కోట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్‌తో పాటు రహదారులు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, మున్సిపల్ కార్యాలయ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు.

వేముల వీరేశానికి సీఎం కితాబు

భారీగా జనసమీకరణతో సభను విజయవంతం చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని సీఎం ప్రత్యేకంగా అభినందించారు. నకిరేకల్ సభ కాంగ్రెస్ పార్టీ బలప్రదర్శనగా నిలిచిందన్నారు. 2029లోనూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని నకిరేకల్ గడ్డ నుంచి తెలంగాణకు చాటిచెప్పేలా సభ నిర్వహించారని ప్రశంసించారు.

## మంత్రివర్గంలోకి మహేశ్ గౌడ్.. కొత్త పీసీసీ చీఫ్ ఎవరు?

(మొదటి పేజీ తరువాయి)

ఈ నెలాఖరులోగా కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించి, ఖాళీగా ఉన్న మూడు బెర్తులను భర్తీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ విస్తరణలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పించడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. మహేశ్ గౌడ్ రెండేళ్ల పీసీసీ అధ్యక్ష పదవీకాలం ఈ నెల 15తో ముగియనుండటంతో, ఆయనను కేబినెట్‌లోకి తీసుకుని పార్టీకి కొత్త అధ్యక్షుడిని నియమించాలని అధిష్ఠానం యోచిస్తోంది. కొత్త పీసీసీ చీఫ్ రేసులో మంత్రి పొన్నం ప్రభాకర్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మరోవైపు, మంత్రి పదవుల కోసం పలువురు సీనియర్ నేతలు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశాలున్నాయని చర్చ నడుస్తోంది. సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ విజయశాంతి, మహిళా కోటాలో నలమాద పద్మావతీ రెడ్డి కూడా మంత్రి పదవిని ఆశిస్తున్నారు. ఎన్నికల హామీ మేరకు తనకు మంత్రి పదవి ఇవ్వాలని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బహిరంగంగానే కోరుతున్నారు. అయితే ఆయన సోదరుడు వెంకటరెడ్డి ఇప్పటికే మంత్రిగా ఉండటంతో అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న ఆసక్తి నెలకొంది. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కాంగ్రెస్ అధిష్ఠానం తుది విడత చర్చలు జరపనుంది. ఆయన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే తుది జాబితాను ఖరారు చేయనుంది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మహేశ్ గౌడ్‌లను కూడా ఢిల్లీకి పిలిపించి మాట్లాడనున్నట్లు తెలుస్తోంది.

## విద్యార్థుల తీరుపై చంద్రబాబు ఆవేదన.. వివేకంతో వ్యవహరించాలంటూ టీచర్లకు సూచన

**నేటి సున్నిత పరిస్థితుల్లో బోధన టీచర్లకు పెను సవాల్ అని సీఎం చంద్రబాబు అన్నారు**

**గతంలో దండించేవారని, ఇప్పుడు మందలించినా ఇబ్బందులేనని వ్యాఖ్యానించారు**

**విద్యార్థుల్లో పెరుగుతున్న హింసా ప్రవృత్తి, మానసిక బలహీనతలపై ఆవేదన వ్యక్తం చేశారు**

**ఉద్యోగులకు 12వ పీఆర్సీ కమిటీ, రెండు డీఏల విడుదలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది**

**ఏఐ వంటి టెక్నాలజీ వచ్చినా గురువుల స్థానాన్ని ఏదీ భర్తీ చేయలేదని స్పష్టం చేశారు**

గతంలో దండనతో అయినా విద్యార్థులకు పాఠాలు నేర్పించే వీలుండేదని, కానీ నేటి సున్నితమైన పరిస్థితుల్లో కనీసం వారిని మందలించినా ఉపాధ్యాయులకు ఇబ్బందులు తప్పడంలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో విద్యాబోధన అత్యంత సవాళ్లతో కూడుకున్న అంశంగా మారిపోయిందని ఆయన అన్నారు. ఇలాంటి సున్నితమైన వాతావరణంలో ఉపాధ్యాయులు ఎంతో వివేకంతో ఆలోచించి వ్యవహారాలను చక్కబెట్టాలని పిలుపునిచ్చారు. విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం, మారుతున్న సామాజిక పరిస్థితులు, విద్యార్థుల ప్రవర్తనపై కీలక వ్యాఖ్యలు చేశారు. సామాజిక మాధ్యమాల ప్రభావంతో విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలవుతున్నారని, మానసిక బలహీనతతో తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారని చంద్రబాబు అన్నారు. ఇటీవలి కాలంలో తెలుగు రాష్ట్రాల్లో జరిగిన కొన్ని ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులు ప్రిన్సిపల్‌ను హత్య చేయడం, విజయనగరంలో ఓ బాలుడు కన్నతల్లినే చంపడం, విశాఖలో టీచర్ కొట్టిన దెబ్బకు ఆరేళ్ల చిన్నారి షాక్‌తో ప్రాణాలు విడవడం వంటి ఘటనలు తనను కలచివేశాయని తెలిపారు. గతంలో ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ చూడలేదని, ఈ పరిస్థితులను అధిగమించేందుకు విద్యార్థులకు యోగా, ధ్యానం, ఆధ్యాత్మిక చింతన వంటివి అలవాటు చేయాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందినా ఉపాధ్యాయుల స్థానాన్ని ఏదీ భర్తీ చేయలేదని చంద్రబాబు స్పష్టం చేశారు. టీచర్ వద్ద లేని సమాధానం ఏఐ కూడా చెప్పలేదని అన్నారు. విద్యార్థులను భవిష్యత్ ప్రపంచానికి సిద్ధం చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని, వారిని కేవలం పాఠాలకే పరిమితం చేయకుండా విలువలు, సంస్కృతి, దేశభక్తి, ప్రకృతి పట్ల ప్రేమను పెంపొందించాలని కోరారు. ప్రతి పాఠశాలకు ఒక ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్ తీసుకురావాలని, దేశానికే "ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్" ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. 2027 నాటికి రాష్ట్రంలో 100 శాతం అక్షరాస్యత సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం పునరుద్ఘాటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపైనే చేసిందని, వైసీపీ నేతలు 350కి పైగా పిటిషన్లు వేసి అడ్డుకోవాలని చూసినా వాటన్నింటినీ అధిగమించి నియామకాలు చేపట్టామని గుర్తుచేశారు. ఉపాధ్యాయులకు గౌరవం ఇస్తూ, వారి ప్రతిభకే పెద్దపీట వేసేలా పారదర్శక కౌన్సెలింగ్ విధానాన్ని చట్టబద్ధం చేశామని వివరించారు. గత ప్రభుత్వంలా కాకుండా, తాము ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు సముచిత గౌరవం ఇస్తామని, వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని భరోసా ఇచ్చారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలో అగ్రగామిగా నిలిస్తే, అందులో ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్‌గా ఉండాలని, ఆ లక్ష్యానికి పునాదులు వేయాల్సింది ఉపాధ్యాయులేనని చంద్రబాబు పిలుపునిచ్చారు.




## కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి: పొన్నం ప్రభాకర్ డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలు నిర్వర్తించని వ్యక్తి ఆ పదవిలో కొనసాగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయమై ఈ నెల 6న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద 'మహా ధర్నా' నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ధర్నాకు సంబంధించిన సన్నాహక సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రానికి వందేళ్ల నష్టం వాటిల్లిందని విమర్శించారు. "వెయ్యి రోజులుగా ఎమ్మెల్యేగా వేతనం తీసుకుంటున్న కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని, కనీసం తన నియోజకవర్గ ప్రజలకు కూడా అందుబాటులో ఉండటం లేదు. ప్రతిపక్ష నేతగా ఆయన పూర్తిగా విఫలమయ్యారు" అని ఆరోపించారు. కేసీఆర్ వైఖరిని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికే ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇదే వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని ఆయన తెలిపారు. ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

## లక్కీ లాటరీ సీఎం రేవంత్‌ను కూల్చే రోజులు త్వరలోనే ఉన్నాయి: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు ఇవ్వడం మానేసి లూటీఫికేషన్‌లు నడుపుతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ రాజీనామా చేయాలంటున్న కాంగ్రెస్ నేతలకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆర్ రాజీనామా చేయాలా, లేక ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను వంచించిన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. ప్రజలకు చేసిన 420 రకాల మోసాలకు గానూ రేవంత్ రెడ్డి 420 సార్లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేవలం ఒక్క మంత్రిని బర్తరఫ్ చేయడం కాదని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్నే బర్తరఫ్ చేసే రోజులు రాబోతున్నాయని హెచ్చరించారు. మంత్రులు కమీషన్ల కోసం కొట్టుకుంటున్నారని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తమ ప్రభుత్వం 2.32 లక్షల ఉద్యోగాలు ఇస్తే, ఈ వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చినవి కేవలం 16 వేల ఉద్యోగాలేనని చెప్పారు. ఉద్యోగాల కల్పనపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

## ఢిల్లీ మెట్రోలో ప్రధాని మోదీ సర్‌ప్రైజ్.. చిన్నారులతో సందడి

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఆకస్మిక ప్రయాణంతో తోటి ప్రయాణికులు, ముఖ్యంగా విద్యార్థులు ఆశ్చర్యంతో పాటు అమితానందాన్ని వ్యక్తం చేశారు. శనివారం రాత్రి 7 గంటల సమయంలో ప్రధాని మోదీ ఎల్లో లైన్ మెట్రో కోచ్‌లోకి ఎక్కారు. దాదాపు 20 నిమిషాల పాటు ప్రయాణించి, ఢిల్లీ యూనివర్సిటీ సమీపంలోని విశ్వవిద్యాలయ మెట్రో స్టేషన్‌లో దిగారు. ఈ ప్రయాణంలో ఆయన సాధారణ ప్రయాణికుడిలా మెట్రో కార్డును ఉపయోగించారు. రైలులో ఉన్న చిన్నారులతో కరచాలనం చేస్తూ, పలువురు విద్యార్థులు, మహిళా ప్రయాణికులతో ఆయన ఆప్యాయంగా ముచ్చటించారు. ఒక బాలుడు మోదీ చెవిలో ఏదో చెబుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అనంతరం ఎస్ఆర్‌సీసీలో విద్యార్థులను ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. దేశ ఆర్థిక వృద్ధి, పెరుగుతున్న రక్షణ ఎగుమతులు, నక్సలిజం నిర్మూలన వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. తిరోగమన, అరాచకవాద మనస్తత్వాన్ని విమర్శిస్తూ "దిమాగీ నక్సల్" అనే పదాన్ని ప్రయోగించారు. ఈ కళాశాల పూర్వ విద్యార్థుల ఘనతలతో పోలిస్తే, తాను 'ఆరో ఆటగాడిని' అంటూ ఆయన చమత్కరించారు. ప్రధాని మోదీ మెట్రోలో ప్రయాణించడం ఇది మొదటిసారి కాదు. గతంలో 2023లో ఢిల్లీ యూనివర్సిటీ ఉత్సవాల సందర్భంగా, అలాగే 2024 ఫిబ్రవరిలో మీరట్ మెట్రోలో కూడా ఆయన ఇలాగే ప్రయాణించి సామాన్య ప్రజలతో మమేకమయ్యారు.

## కొండా సురేఖ రాఖీ కట్టడంపై సీఎం రేవంత్ రెడ్డి ఏమన్నారంటే...!

**బీఆర్ఎస్ నేత కేటీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యక్తిగత విమర్శలు**

**కొండా సురేఖ రాఖీ కడితే గౌరవించాను, అదే నా సంస్కారం అంటూ వ్యాఖ్య**

**సొంత చెల్లి రాఖీ కట్టకుండా కేటీఆర్ అమెరికాకు పారిపోయారని విమర్శ**

**ఆస్తుల్లో వాటా అడుగుతుందని చెల్లిని తరిమేశారని సంచలన వ్యాఖ్యలు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తూ, మాజీ మంత్రి కొండా సురేఖతో రాఖీ కట్టించుకోవడంపై స్పందించారు. తనకు సంస్కారం ఉందని, అందుకే ఆమెను గౌరవించి రాఖీ కట్టించుకున్నానని తెలిపారు. కానీ, కేటీఆర్ మాత్రం సొంత చెల్లితో రాఖీ కట్టించుకోకుండా అమెరికాకు పారిపోయారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ విమర్శలను తనదైన శైలిలో తిప్పికొట్టారు. కేటీఆర్‌ను దుర్మార్గుడిగా అభివర్ణిస్తూ, లక్షల కోట్లు దోచుకుని, ఆస్తిలో వాటా అడుగుతుందనే భయంతోనే సొంత చెల్లిని ఇంటి నుంచి వెళ్లగొట్టారని తీవ్ర ఆరోపణలు చేశారు. సొంత చెల్లికే అన్నం పెట్టని వారు సామాన్య ప్రజలకు ఏం సేవ చేస్తారని ఆయన నిలదీశారు. కేవలం ఇంగ్లీష్ మాట్లాడినంత మాత్రాన కేటీఆర్ మేధావి కాలేరని, దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ఎవరి చదువు ఎంతో తేల్చుకుందామని సవాల్ విసిరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పైనా రేవంత్ విమర్శలు గుప్పించారు. కేటీఆర్ భయంతోనే కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని, ప్రతిపక్ష నేతగా ఎన్నికైనప్పటికీ ఇప్పటివరకు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాలేదని ఎద్దేవా చేశారు.



హంస కలం వార్త



# 22-ఏ నిషేధిత భూముల సమస్యపై బీజేపీ మహా దీక్షకు భారీగా నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో తరలివెళ్లిన వడ్డేపల్లి రాజేశ్వరరావు







( సెప్టెంబర్-5 హంస కలంవార్త )

22-ఏ నిషేధిత భూముల జాబితా నుంచి రైతుల మరియు సామాన్యుల భూములను తొలగించి వారికి న్యాయం చేయాలని, భూ భారతి పోర్టల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఇంద్ర పార్క్ వద్ద నిర్వహించిన మహా దీక్షకు కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు బైక్‌లు, కార్లతో భారీ ర్యాలీగా తరలివెళ్లి దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు మహా దీక్షను ఉద్దేశించి మాట్లాడుతూ "22-ఏ నిషేధిత భూముల జాబితాలో రైతులు మరియు సామాన్యుల భూములు ఉండటం వల్ల సంవత్సరాలుగా వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ సొంత భూములపై హక్కులు ఉన్నప్పటికీ వాటిని విక్రయించుకోలేక, రిజిస్ట్రేషన్ చేసుకోలేక రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. రైతుల భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించి, వారికి సంపూర్ణ న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందనీ అలాగే భూ భారతి పోర్టల్‌లో ఉన్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను కూడ వెంటనే పరిష్కరించి రైతులకు సులభంగా భూ సంబంధిత సేవలు అందుబాటులోకి తీసుకురావాలి. రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా వారి సమస్యలకు పారదర్శకంగా పరిష్కారం చూపాలి తెలియజేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ రైతులు మరియు సామాన్యుల భూముల విషయంలో ఎలాంటి అన్యాయం జరిగినా భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదు. రైతుల పక్షాన బీజేపీ నిరంతరం పోరాడుతుంది. 22-ఏ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని రాజేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళా నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ వైఫల్యాలపై బీఆర్ఎస్ పోరుబాట..



చందనగర్ లో భారీ నిరసన!

( సెప్టెంబర్-5 హంస కలంవార్త )

అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే 420 హామీలను అమలు చేస్తామని గొప్పలు చెప్పి, వెయ్యి రోజులు గడిచినా ప్రజలను నిలువునా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ( బి.ఆర్.ఎస్ ) పార్టీ పోరుబాట పట్టింది. కే. టీ. ఆర్ ఆదేశాల మేరకు,కృష్ణారావు మరియు శంబిపూర్ రాజు సూచన మేరకు,బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్లు సాయి బాబా,రంగా రావు,కొమండ్ల శ్రీనివాస్ రెడ్డి,మల్లికార్జున్ శర్మ,శ్రీకాంత్ తో కలిసి భారీ నిరసన కార్యక్రమం చేయడం జరిగినది. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ దళితులకు రూ. 10 లక్షల దళితబంధు పథకాన్ని అందిస్తే.. తాము అధికారంలోకి వస్తే ఏకంగా రూ. 12 లక్షలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పింది. కానీ నేటికీ ఆ హామీని అమలు చేయకుండా దళితుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ మోసానికి గురిచేసింది. కేవలం దళితబంధు మాత్రమే కాకుండా, ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన అనేక ప్రధాన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.

అమలుకు నోచుకోని కాంగ్రెస్ ప్రధాన హామీలు:

వృద్ధులకు 4000 పెన్షన్,వికలాంగులకు 6000 పెన్షన్

మహిళలకు ప్రతి నెలా రూ. 2,500 ఆర్థిక సాయం అందిస్తామన్న హామీ నేటికీ అమలు కాలేదు.

రైతు రుణమాఫీ:

రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక అనేక ఆంక్షలు విధించి లక్షలాది మంది రైతులను మోసం చేశారు. అధిక

రైతు భరోసా:

రైతులకు ఎకరాకు ఏటా రూ. 15,000 చొప్పున పెట్టుబడి సాయం ఇస్తామన్న మాట అటకెక్కింది.

నిరుద్యోగ భృతి & స్కూటీలు:

నిరుద్యోగ యువతకు నెలవారీ భృతి చెల్లిస్తామని, అలాగే చదువుకునే



యువతులకు ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామన్న హామీలు బుట్టదాఖలయ్యాయి.

తులం బంగారం:

ఆడబిడ్డల వివాహాలకు లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీని ప్రభుత్వం పూర్తిగా విస్మరించి ఇప్పుడు కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ ని కూడా ఎత్తి వేసింది. ప్రజల హక్కుల కోసం, ఇచ్చిన హామీల సాధన కోసం శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం సాగిస్తూనే ఉంటుందని బొబ్బ నవత రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు,కార్యకర్తలు,ఉద్యమకారులు,మహిళలు,పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



## రానున్న వినాయక చవితి శుభసందర్భంగా





( సెప్టెంబర్-5 హంస కలంవార్త )

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్లో నిర్మించనున్న వినాయక మండపం కొరకు జరుగుతున్న కర్ర పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, పాండుగౌడ్, మల్లేష్, ఖలీమ్, సాయి, సౌందర్య, అరుణ, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ జన్మనిస్తే..గురువు జీవితానికి అర్థాన్ని గమ్యాన్ని ఇస్తాడు

( సెప్టెంబర్-5 హంస కలంవార్త )






భారతదేశానికి రెండో రాష్ట్రపతి అంతకుముందు మొదటి ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకుంటున్న జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం శుభసందర్భంగా శంషిగూడ డివిజన్ పరిధిలోని జిల్లా ఇందిరహిల్స్ లోని స్నేహ మోడల్ స్కూల్ పాఠశాలలో నిర్వహించిన టీచర్స్ డే వేడుకలకు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కి నివాళులు అర్పించి, ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి గౌరవించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుర్బ్రహ్మా గురుర్విష్ణు గురుదేవో మహేశ్వరః గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురువేనమః గురువు లేనిదే విద్య లేదు..విద్య లేనిదే జ్ఞానం లేదు.. జ్ఞానం లేకపోతే ఈ లోకంలో మనుగడే ఉండదు అని అన్నారు. ఉపాధ్యాయుల కృషి త్యాగం నిస్వార్థ సేవను గుర్తించడం అనేది ఉపాధ్యాయ దినోత్సవం ప్రధాన ఉద్దేశం అని అన్నారు. ఉపాధ్యాయులైన వారు పిల్లలకు జ్ఞానాన్ని అందించడమే కాక వారి జీవితాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడడానికి వారికి కృతజ్ఞతలు తెలియజేయడానికి ఉన్న గొప్ప రోజు ఈ టీచర్స్ డే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మమత రాజ్, కాస్పాండెంట్ ఎం.రాజు, నాయకులు భాస్కర్ రెడ్డి, పాండుగౌడ్, మల్లేష్, ఖలీమ్, అధ్యాపక బృందం, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్ కాలనీలో





( సెప్టెంబర్-5 హంస కలంవార్త )

ఉన్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం శివాలయ ప్రాంగణంలో ప్రతిష్టిస్తున్న శ్రీ మహాగణపతి, వల్లీ దేవసేనా సహిత సుబ్రహ్మణ్యేశ్వర, శ్రీ రాజరాజేశ్వరి దేవి దివ్య విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు సమాజానికి మార్గదర్శకం

(సెప్టెంబర్-5- హంస కలంవార్త)





సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ కూకట్‌పల్లి: భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని భారత్‌న గర్‌లోని గవర్నమె ంట్ పబ్లిక్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి బండి రమేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి, ముఖ్యంగా విద్యారంగానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. విద్య అనేది వ్యక్తి జీవితాన్ని మాత్రమే కాకుండా సమాజం, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి అని బండి రమేష్ పేర్కొన్నారు. విద్యార్థుల్లో జ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తి, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు విద్యకు, ఉపాధ్యాయ వృత్తికి ఇచ్చిన గౌరవం దేశంలోని ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. ఆయన జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ద్వారా దేశ నిర్మాణంలో గురువుల పాత్రను గుర్తు చేసుకుంటున్నామని అన్నారు. ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని బండి రమేష్ పేర్కొన్నారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని, వారికి నాణ్యమైన విద్య అందించడంతో పాటు మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలను అభినందించారు. కార్యక్రమంలో ఏబీ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, టెంపుల్ చైర్మన్ మూర్తి, వెంకటేష్ యాదవ్, బాలరాజు, క్రాంతి, రమణ, సంతోష్ తదితరులతో పాటు ఉపాధ్యాయులు రత్నారావు, లక్ష్మీ, రాజారావు మరియు పలువురు నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## "అందరికీ ఉపాధ్యాయదినోత్సవ శుభాకాంక్షలు"







( సెప్టెంబర్-5 హంస కలంవార్త )

గురు బ్రహ్మా, గురు విష్ణు, గురు దేవో మహేశ్వరః ।గురు సాక్షాత్ పరబ్రహ్మా, తస్మై శ్రీ గురవే నమః" తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యలయం ఎన్‌టిఆర్ భవన్‌లో నందు నిర్వహించిన 'భారతరత్న' డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి మరియు ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి, ఎన్‌టిఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించడం జరిగింది. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలతో అలరించారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో... రాష్ట్ర వ్యాప్తంగా 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని ఈ సందర్భంగా సన్మాన పత్రం, మెమోంటో, శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే, బక్కని నర్సింహులు మాట్లాడుతూ... ఉపాధ్యాయ దినోత్సవం మరియు మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి అయిన సెప్టెంబర్ 5వ తేది పవిత్రమైన రోజు. మనిషికి అజ్ఞానం అనే చీకటిని తొలగించి వెలుగును ఇచ్చేది విద్య. సర్పంచ్ నుంచి ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి వరకు వారివారి అభివృద్ధిలో ఉపాధ్యాయులదే ప్రముఖ పాత్ర. విద్యా విధానంలో భారతదేశంలోనే మొట్టమొదటి ఆశ్రమ పాఠశాలను ప్రారంభించిన మహనీయుడు ఎన్‌టిఆర్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ఈ ఆశ్రమ పాఠశాలలను అన్ని నియోజకవర్గాలకు విస్తరింపజేశారు. అందరికీ విద్య అనే చట్టాన్ని కూడా చంద్రబాబు తీసుకొచ్చారు. చదువుల పండగను ప్రారంభించారు. మధ్యాహ్న భోజన పథకాలను షాద్‌నగర్‌లో ప్రారంభించారు. 74.59 లక్షల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, హైస్కూల్ విద్యార్థినులకు 2 లక్షల సైకిళ్లను పంపిణీ చేసి చదువులను చంద్రబాబు పెద్ద ఎత్తున ప్రోత్సహించడం జరిగింది. టీడీపీ హయాంలో దాదాపు ఏడాదికి ఒకటి చొప్పున 11 డిఎస్సీ నోటిఫికేషన్లు జారీ చేసి, వీటి ద్వారా లక్షా 46 వేల ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగింది. చంద్రబాబు ప్రవేశపెట్టిన బ్యాక్ టు స్కూల్ కార్యక్రమం తెలంగాణ ప్రాంతంలో మధ్యలో చదువుమానేసిన పేదలకు చాలా ఉపయోగపడింది. తెలుగుదేశం పార్టీ ఎన్‌టిఆర్ ట్రస్ట్ తరపున తెలంగాణ ప్రాంతంలో 560 మంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్నది. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారందరికీ అభినందనలు తెలియజేశారు. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నిర్ణయం మేరకు మనమందరం తెలుగుదేశం పార్టీ కోసం కృషి చేద్దామని అన్నారు.పొలిట్‌బ్యూరో సభ్యులు, అరవింద్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలను తెలియజేశారు. జన్మనిచ్చిన తల్లి మొదటి ఉపాధ్యాయురాలు. ఉపాధ్యాయులది తల్లి స్థానం. అటువంటి ఉపాధ్యాయులను సత్కరించుకోవడం మా అదృష్టం. 22 సంవత్సరాలుగా తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలో లేకపోయినా, ప్రాంతీయ తత్వంతో తెలుగుదేశం పార్టీని ఇబ్బందులకు గురి చేశారు. అయినా గత 15 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఉపాధ్యాయులను గౌరవించుకుంటున్నాం. ఉపాధ్యాయుల ద్వారా సరైన శిక్షణ పొందిన విద్యార్థుల వల్లనే గ్రామం, మండలం, జిల్లా, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుంది. సర్వేపల్లి రాధాకృష్ణ జన్మించి 138 సంవత్సరాలు అవుతున్నా ఆయన జయంతిని జరుపుకుంటున్నామంటే దానికి కారణం ఆయన ఉపాధ్యాయులుగా చేసిన సేవలే. తెలుగుదేశం పార్టీ రాకముందు పేదలు చదువుకోవాలంటే చాలా కష్టంగా ఉండేది. ఎన్‌టిఆర్, చంద్రబాబు , తెలుగుదేశం పార్టీ పాలనలో విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారు. చంద్రబాబు హైటెక్ సిటీని నిర్మంచి అంతర్జాతీయ ఐటీ కంపెనీలను హైదరాబాద్‌కు తీసుకొచ్చి సైబరాబాద్ నగర నిర్మాణానికి దోహదపడ్డారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక పది సంవత్సరాలు పాలించిన పాలకులు తమ కుటుంబ ఆస్తులను పెంచుకున్నారు. తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చేసిన తెలుగుదేశం పార్టీని ఆంధ్రా పార్టీ అని ఇప్పటికీ ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తున్నారు. తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తెలుగుదేశం పార్టీ తెలంగాణలో ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరముంది. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.జాతీయ పార్టీ అధికార ప్రతినిధి, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, నన్నూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ... ఎన్‌టిఆర్ ట్రస్ట్ భవన్‌లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉత్సవాలను జరుపుకోవడం చాలా ఆనందదాయకం. ఉపాధ్యాయులుగా, భారత



జాతీయోధ్యమంలో పాల్గొన్న వ్యక్తిగా, రాయబారిగా, తత్వవేత్తగా, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా చిరస్మరణీయమైన సేవలు అందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ నిజమైన భారతరత్న. స్వామి వివేకానంద భారతీయ ఆధ్యాత్మిక విప్లవ వీచిక అయితే... డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ భారతీయ తాత్విక విప్లవ వీచిక. దేశభవిష్యత్తు విద్యార్థులు, యువత చేతుల్లో ఉంది. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే పవిత్ర కార్యం ఉపాధ్యాయులది. ఆ ఉపాధ్యాయులే నిజమైన జాతి నిర్మాతలు. ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు. ఉపాధ్యాయులకు సంబంధం లేని వ్యవస్థ సమాజంలో ఏదీ లేదు. అటువంటి ఉపాధ్యాయులను సన్మానించుకోవడం మన అదృష్టంగా భావిస్తున్నాం.జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటీ మాజీ సభ్యులు, బంటు వెంటేశ్వర్లు మాట్లాడుతూ... గతంలో విద్యార్థులు చదువుకున్నారు. ఇప్పుడు చదువును కొంటున్నారు. ఆనాడు పాఠశాలల్లోని పిల్లలను సొంత బిడ్డలుగా ఉపాధ్యాయులు భావించి బాధ్యత తీసుకునేవారు. ఎన్‌టిఆర్ అడుగు జాడల్లో చంద్రబాబు నడుస్తున్నారు. నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రిగా విద్యను ముందుకు తీసుకెళు_న్నారని అన్నారు.రాష్ట్ర పార్టీ మాజీ ఉపాధ్యక్షులు, సామ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ... డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఆలోచనలను పూర్తి స్థాయిలో అమలు చేసిన మొనగాడు చంద్రబాబు నాయుడు . చంద్రబాబు విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. ఒక ఇంటిలో ఒక విద్యావంతుడు ఉంటే అతను ఆ కుటుంబానికే కాకుండా దేశానికే ఉపయోగపడతాడనే భావంతో చంద్రబాబు విద్యకు ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం మాజీ అధ్యక్షులు ముంజా వెంకట రాజం గౌడ్, అజ్మీరా రాజునాయక్, మల్కాజ్‌గిరి పార్లమెంట్ పార్టీ కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్, నెల్లూరి దుర్గాప్రసాద్, సైదేశ్వర్ రావు, ఎంవిపి రమేష్‌బాబు కూడా పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు.. జాతీయ పార్టీ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న, రాష్ట్ర పార్టీ మాజీ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన, కాణిపాకం దేవస్థానం పాలకమండలి సభ్యులు శ్రీపతి సతీష్, గోపి, పోలంపల్లి అశోక్, వెలివెల దుర్గాప్రసాద్, కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, సంధ్యపోగు రాజశేఖర్, సుభాషిణి, యాదిలాల్, నాగేంద్రబాబు, రాఘవులు, జగదీష్ తదితర నాయకులతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనడం జరిగింది.

మీ పెద్ది హేమలత కిషోర్ మరియు మీ వేజండ్ల కిషోర్ బాబు
Ex. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,
పెద్దపల్లి పార్లమెంట్ పరిశీలకులు.
తెలుగుదేశం పార్టీ, తెలంగాణ.
(కూకట్ పల్లి నియోజకవర్గం)

## బిరౌండ్ టేబుల్ సమావేశంబి

( సెప్టెంబర్-5 హంస కలంవార్త )

ప్రజలకు భూములపై హక్కులు లేకుండా తీసుకొచ్చిన 22 ఏూ నిబంధనలను రద్దు చేయాలని కోరుతూ హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో తెహెల్క మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో బి రాజ్యసభ సభ్యులు (వీూ) కృష్ణయ్య , తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ విటల్ మరియు ఇతర జర్నలిస్టులు,మేధావులతో బి కలిసి హాజరై 22ఏూ నిషేధిత భూములు మరియు ప్రజా వ్యతిరేక విధానాలను తీసుకొస్తూ ప్రజల్ని ఇబ్బందికి గురిచేస్తున్న విధానం, రెవెన్యూ అధికారుల వైఫల్యాలపై మాట్లాడడం జరిగింది...



హంస కలం వార్త



# సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకల్లో బండి రమేష్







( సెప్టెంబర్-5 హంస కలంవార్త )

భారత్ నగర్‌లోని గవర్నమెంట్ పబ్లిక్ స్కూల్లో భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యారంగ అభివృద్ధికి, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రకు సర్వేపల్లి రాధాకృష్ణన్ అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏబీ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, టెంపుల్ చైర్మన్ మూర్తి, వెంకటేష్ యాదవ్, బాలరాజు, క్రాంతి, రమణ, సంతోష్ తదితరులతో పాటు ఉపాధ్యాయులు రత్నారావు, లక్ష్మీ, రాజారావు మరియు పలువురు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరి స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ



(సెప్టెంబర్-5- హంస కాలంవార్త )

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 5: ఆల్విన్ కాలనీలోని శ్రీ రాజరాజేశ్వరి స్వామి దేవాలయంలో శనివారం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ నిర్వాహకులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆల్విన్ కాలనీ మరింత అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు. విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఆలయాల అభివృద్ధికి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఎమ్మెల్యే శు



భాకాంక్షలు తెలిపారు. స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో జింక్ లోపం నష్టాలు...

ప్రతి తల్లిదండ్రులకి వారి పిల్లలే ఒక ప్రపంచంగా భావిస్తూ, వారు పడిన కష్టం వారి పిల్లలు పడకూడదు అంటు,వారికి ఏమి ఇష్టమైతే ఆట వస్తువులు కొనివ్వడం,ఇష్టమైన ఆహారాలను అతిగా ఇవ్వడం, సరైన క్రమశిక్షణలో పెట్టకపోవడం వంటి వాటి వల్ల సమాజా నికి ఎంత హాని కలుగుతుందో అంతే మోతాదులో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని గ్రహించలేకపోతున్నారు. పిల్లలకు పోషకాహార లోపాలలో తలెత్తడం వాళ్ళ వారి ఆరోగ్యం రోజురోజుకి క్షీణిస్తోందని వైద్య నిపుణులు కూడా హెచ్చరిస్తూ ఉన్నారు.మరి ముఖ్యంగా 10 మందిలో 6 మంది పిల్లలు జింక్ లోపాలతో బాధపడుతున్నారని,దాని వల్ల చాలా అనారోగ్యాలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు కూడా. రోగనిరోధక వ్యవస్థ దెబ్బ తినడం. : పిల్లలు తినే ఆహారాల్లో జింకు లోపం వల్ల,రోగాలకు కారణమైన బ్యాక్టీరియా మరియు ఫంగస్ తో సైనికుడిలా పోరాడే రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుందని చాలా పరిశోదనాల్లో కూడా తేలింది.కావున ఇమ్యూన్ సిస్టమ్ సరిగా పని చేసేందుకు జింక్ అధికంగా ఉన్న గుమ్మడి కాయ,గుమ్మడి గింజలు,బాదాం,పాలు, అరటిపండు వంటి ఆహారాలను అధికంగా ఇవ్వడం అలవాటు చేయండి. బ్లడ్ క్లాటింగ్ అవకపోవడం..: పిల్లలు తరుచూ దెబ్బలు తగిలించుకుంటూనే ఉంటారు.కొంతమందికి బ్లడ్ కొంతసేపు వచ్చి,గాయం దగ్గర బ్లడ్ క్లాట్ అవుతుంది.కానీ జింక్ లోపం కలవారికి బ్లడ్ గడ్డ కట్టకుండా,దారాలంగా రక్తం వస్తూనే ఉంటుంది. రక్తహీనత ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కావున పిల్లలకు బ్లడ్ క్లాటింగ్ సక్రమంగా జరగాలంటే జింకు ఉన్న ఆహారాలు ఎక్కువగా ఇవ్వడం చాలా అవసరం.

## ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం








( సెప్టెంబర్-5- హంస కలంవార్త )

ప్రజలను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. బీఆర్ఎస్ హయాంలోని సంక్షేమ పథకాలను నిలిపివేసింది హామీలను అమలు చేయకుంటే బీఆర్ఎస్ పోరాటాలను మరింత ఉధృతం చేస్తుంది: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మూసాపేట్: కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పాలన సాగిస్తూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు. ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మూసాపేట్ డివిజన్‌లో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఇందిరాగాంధీ విగ్రహం నుంచి జనతానగర్ చిత్తారమ్మ గుడి వరకు నిర్వహించిన ఈ నిరసన ర్యాలీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో పాటు మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను నమ్మి ప్రజలు ఓట్లు వేస్తే, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను పూర్తిగా వంచించిందని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి ఇంతకాలం గడిచినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయలేకపోయిందని విమర్శించారు. మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత వంటి పథకాలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆయన ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కేవలం ప్రచారానికి పరిమితం చేయకుండా, వాటిని ఆచరణలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తున్నారు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన అనేక సంక్షేమ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేసిందని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ ప్రయోజనాలు తగ్గిపోవడంతో సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల విషయంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పేద కుటుంబాలకు అండగా నిలిచే సంక్షేమ పథకాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 22-ఏ నిషేధిత జాబితాపై ఆందోళన ప్రజలు నివసిస్తున్న గృహాలను సైతం 22-ఏ నిషేధిత జాబితాలో చేర్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మాధవరం కృష్ణారావు ఆరోపించారు. ఎన్నో సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ప్రజలు తమ ఇళ్లకు సంబంధించిన సమస్యలతో అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రజల ఇబ్బందులను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారిపై మరింత భారాన్ని మోపడం సరికాదని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకుంటే పోరాటం ఉధృతం ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో, తక్షణమే అమలు చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన మరింత బలమైన ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు. ప్రజల హక్కుల కోసం, సంక్షేమ పథకాల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త సతీష్ అరోరా, డివిజన్ మాజీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శి తిరుపతి, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, యువకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హంస కలం వార్త

## మిత్ర హిల్స్ పార్క్ సమస్యను త్వరలో పరిష్కరిస్తాం





(సెప్టెంబర్-5- హంస కలంవార్త)

3500 గజాల స్థలాన్ని పార్కు, కమ్యూనిటీ హాల్ కోసం వినియోగించే వరకు పోరాటం: పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా హైదర్‌నగర్: మిత్ర హిల్స్ కాలనీలో నెలకొన్న పార్క్ సమస్యకు త్వరలోనే పరిష్కారం లభించేలా తన వంతు కృషి చేస్తానని పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని మిత్ర హిల్స్ కాలనీలో పార్క్ సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులతో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పార్క్ స్థలానికి సంబంధించిన సమస్యను గాంధీ దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన పార్క్ స్థలాన్ని పార్క్‌గా అభివృద్ధి చేయడంతో పాటు, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన గాంధీ సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 3500 గజాల స్థలంపై స్పష్టత పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. మిత్ర హిల్స్ కాలనీ సొసైటీకి పార్కు కోసం 3500 గజాల స్థలాన్ని వినియోగించేలా తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ఆ స్థలాన్ని పార్కు రూపంలో, అలాగే అవసరమైన మేరకు కమ్యూనిటీ హాల్ కోసం వినియోగించే వరకు పోరాటం కొనసాగిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. పార్క్ సమస్యను అనవసరంగా రాజకీయ వివాదంగా మార్చవద్దని ఆయన కాలనీవాసులకు సూచించారు. రాజకీయ లబ్ధి కోసం కొందరు ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి ప్రలోభాలకు కాలనీవాసులు, సొసైటీ సభ్యులు లోనుకావద్దని కోరారు. రాజకీయ వివాదం చేయొద్దు మిత్ర హిల్స్ పార్క్ అంశంపై గతంలో కొందరు కౌన్సిలర్లు తామే ఈ భూమిని పార్క్ కోసం కేటాయించామని చెప్పడంపై కూడా గాంధీ స్పందించారు. వారు కౌన్సిలర్లుగా ఉన్న సమయంలో మిత్ర హిల్స్ కాలనీకి సంబంధించిన ప్లాటింగ్ కూడా జరగలేదని ఆయన పేర్కొన్నారు. వాస్తవ పరిస్థితులను ప్రజలు అర్థం చేసుకోవాలని, రాజకీయ ప్రయోజనాల కోసం సమస్యను పక్కదారి పట్టించవద్దని సూచించారు.కాలనీ అభివృద్ధి, ప్రజల అవసరాలు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలే ప్రధానంగా ఉండాలని ఆయన అన్నారు. కరోనా సమయంలో ఆక్సిజన్ కష్టాలు గుర్తుంచుకోవాలి కరోనా సమయంలో ఆక్సిజన్ కోసం ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను ఈ సందర్భంగా గాంధీ గుర్తు చేశారు. కాలనీలో అందుబాటులో ఉన్న పార్క్ స్థలాల్లో పెద్ద ఎత్తున చెట్లు పెంచడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రానున్న తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చదనం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. పార్కులు కేవలం ప్రజలు సేదతీరేందుకు మాత్రమే కాకుండా, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ఎంతో అవసరమని అన్నారు. అందువల్ల పార్క్ స్థలాన్ని సద్వినియోగం చేసుకుని పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా మిత్ర హిల్స్ కాలనీ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని గాంధీ తెలిపారు. ఇప్పటికే కాలనీలో అనేక రకాల మౌలిక వసతులు కల్పించామని, రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. పార్క్ సమస్యను కూడా త్వరలోనే పరిష్కరించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

"కాలనీవాసులు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదు. పార్క్ సమస్య పరిష్కారం కోసం నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి. సమస్యకు త్వరలోనే పరిష్కారం లభించేలా కృషి చేస్తాను" అని గాంధీ పేర్కొన్నారు.అభివృద్ధి పనుల్లో గాంధీ పాత్ర కీలకం ఈ సందర్భంగా పలువురు మిత్ర హిల్స్ కాలనీవాసులు మాట్లాడుతూ.. కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలు జరగడంలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాత్ర ఎంతో ఉందని తెలిపారు. ఆయన చొరవతో కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి వ్యవస్థకు సంబంధించిన పనులు చేపట్టినట్లు చెప్పారు.ముఖ్యంగా ఎమ్మెల్యే నిధులతో బూస్టర్‌ను ఏర్పాటు చేసి మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచారని కాలనీవాసులు తెలిపారు. కాలనీ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో గాంధీ సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రధానంగా ఉన్న పార్క్ సమస్య కూడా పరిష్కారమైతే కాలనీవాసులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వారు అన్నారు. పార్క్ స్థలాన్ని అభివృద్ధి చేసి పచ్చదనాన్ని పెంచడంతో పాటు, కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని గాంధీ హామీ ఇవ్వడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో పార్క్ స్థలానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించి, భవిష్యత్‌లో తీసుకోవాల్సిన చర్యలపై అభిప్రాయాలను పంచుకున్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు గురువుల బోధనలే మార్గదర్శకం



( సెప్టెంబర్-5- హంస కలంవార్త)

తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులను గౌరవిస్తూ కష్టపడి చదవాలి కూకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లి: తల్లి, తండ్రి తర్వాత విద్యార్థుల జీవితంలో గురువులదే అత్యంత కీలకమైన పాత్ర అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఉపాధ్యాయులు అందించే విద్యాబోధనలు, సూచనలు విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. శనివారం గురుపూజోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోలుగు ఆనందరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రోత్సాహక బహుమతులను విద్యార్థులు, ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ




సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితంలో తల్లిదండ్రుల తర్వాత గురువుల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడం మాత్రమే కాకుండా, జీవితంలో ఎలా ముందుకు సాగాలి, ఎలాంటి విలువలను పాటించాలి అనే విషయాలను ఉపాధ్యాయులు నేర్పిస్తారని తెలిపారు. గురువులు చూపిన బాటలో పయనిస్తూ విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. కష్టపడి చదివి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగితే తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు కూడా ఎంతో సంతోషిస్తారని మాధవరం కృష్ణారావు అన్నారు. గురువులను గౌరవించాలి విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు తమకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్న ఉపాధ్యాయులను ఎల్లప్పుడూ గౌరవించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఎన్ని సమస్యలు




ఎదురైనా ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తారని అన్నారు. విద్యార్థులు గురువుల సూచనలు, సలహాలను పాటిస్తూ క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. ఇదే పాఠశాలలో చదివి ఎమ్మెల్యేగా ఎదిగా తన విద్యా ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.. తాను కూడా ఇదే కూకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నానని తెలిపారు. ఇదే పాఠశాలలో విద్యాభ్యాసం చేసి నేడు ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా సేవలందించే స్థాయికి ఎదిగానని గుర్తుచేశారు. పాఠశాలలో చదివిన రోజులు, తనకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. ప్రతి విద్యార్థి తన జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, మంచి నడవడిక, సేవా భావం, మానవతా విలువలను అలవర్చుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాత తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, తల్లిదండ్రులను ఎప్పటికీ మరచిపోకూడదని అన్నారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులందరికీ గురుపూజోత్సవం, టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, మాధవరం రంగారావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

(సెప్టెంబర్-5- హంస కలంవార్త)

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భాగ్యారథి డిగ్రీ కాలేజ్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన హైదరాబాద్, సెప్టెంబర్ 5: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భాగ్యారథి డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తు, ఉన్నత విద్య పరిరక్షణ కోసం శాంతియుతంగా ఈ నిరసన చేపట్టినట్లు కళాశాల ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా భాగ్యారథి డిగ్రీ కాలేజ్ డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల కాకపోవడం వల్ల విద్యార్థులతో పాటు కళాశాలల యాజమాన్యాలు, బోధన, బోధనేతర సిబ్బంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఎంతో కీలకమైనదని ఆయన అన్నారు. అయితే నిధులు సకాలంలో అందకపోవడం వల్ల విద్యాసంస్థల నిర్వహణపై తీవ్ర ప్రభావం పడుతోందని తెలిపారు. కళాశాలలకు రావాల్సిన బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో సిబ్బంది జీతాలు, విద్యాసంస్థల నిర్వహణ తదితర అంశాలపై ఆర్థిక భారం పెరుగుతోందని పేర్కొన్నారు."విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఎంతో ముఖ్యమైనది. అయితే నిధులు ఆలస్యం కావడం వల్ల విద్యా సంస్థల నిర్వహణపై తీవ్ర ప్రభావం పడుతోంది. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి" అని నల్ల జై శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకూడదు కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఆలస్యం కావడం వల్ల విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యార్థులు ఉన్నత విద్యను పూర్తి చేసి భవిష్యత్తులో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే విద్యాసంస్థలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన నిధులు సకాలంలో విడుదల కావాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు, కళాశాలల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తక్షణ పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. నల్ల బ్యాడ్జీలతో శాంతియుత నిరసన ఉపాధ్యాయ దినోత్సవం రోజున నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే తమ ఉద్దేశమని కళాశాల ప్రతినిధులు తెలిపారు. ఇది ఎవరినీ వ్యతిరేకిస్తూ చేపట్టిన కార్యక్రమం కాదని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నిర్వహించిన శాంతియుత నిరసన అని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను త్వరితగతిన విడుదల చేయాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కళాశాలలు నిరంతరం కృషి చేస్తున్నాయని, ప్రభుత్వం కూడా విద్యాసంస్థలకు అందాల్సిన నిధులను సకాలంలో విడుదల చేసి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తక్షణం స్పందించాలి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదలైతే విద్యార్థులు, వారి కుటుంబాలతో పాటు విద్యాసంస్థలపై ఉన్న ఆర్థిక భారం కొంత మేర తగ్గుతుందని కళాశాల సిబ్బంది తెలిపారు. విద్యార్థుల చదువును మధ్యలో నిలిపివేయాల్సిన పరిస్థితులు రాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యారథి డిగ్రీ కాలేజ్ టీచింగ్ స్టాఫ్, నాన్-టీచింగ్ స్టాఫ్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేస్తూ "ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి-- విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి" అని డిమాండ్ చేశారు.



# 200 వారాలుగా నిరంతర అన్నదానం.. హోప్ ఫౌండేషన్ సేవా స్ఫూర్తి

(సెప్టెంబర్-5- హంస కలంవార్త)



4 వేల మందికి పైగా నిరుపేదలకు మహా అన్నదానం ఆకలితో ఎవరూ ఉండకూడదనే సంకల్పంతో 200 వారాలుగా సేవలు ప్రజల సహకారంతోనే ఈ సేవా యాత్ర సాధ్యమైందన్న వ్యవస్థాపకులు కొండ విజయ్ కుమార్ చందానగర్: మానవ సేవే మాధవ సేవ అనే మహోన్నత ఆశయంతో హోప్ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నాయి. పేదలు, అభాగ్యులు, వృద్ధులు, వితంతువులు, కార్మికులు, ఆటో డ్రైవర్లు తదితరులకు అండగా నిలుస్తూ ప్రతి వారం అన్నదానం నిర్వహిస్తున్న హోప్ ఫౌండేషన్.. తాజాగా 200 వారాల నిరంతర అన్నదాన కార్యక్రమాన్ని పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా గంగారంలోని హోప్ ఫౌండేషన్ కార్యాలయ ప్రాంగణంలో 200వ వారాల మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గత 200 వారాలుగా ఒక్క వారం కూడా విరామం లేకుండా నిరుపేదలకు అన్నదానం చేస్తూ వస్తున్న హోప్ ఫౌండేషన్.. 200వ వారం సందర్భంగా ప్రత్యేకంగా భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. చందానగర్--గంగారం ప్రధాన రహదారిలోని హోప్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. 4 వేల మందికి పైగా అన్నదానం 200వ వారం సందర్భంగా నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో 4 వేల మందికి పైగా నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు, ఇతర అవసరార్థులకు కడుపునిండా భోజనం వడ్డించారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసి, వచ్చిన ప్రతి ఒక్కరికీ ఆత్మీయంగా భోజనం అందించారు. అన్నదానంలో భాగంగా ప్రసాదం, లడ్డూ, అరటిపండు, చేటీని, అన్నం, పప్పు, కూర,



పులిహోర, పెరుగు, మంచినీరు తదితరాలను అందించారు. ఫౌండేషన్ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు ముందుండి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనడంతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది. ఆకలితో వచ్చిన ప్రతి ఒక్కరికీ కడుపునిండా భోజనం అందించడమే లక్ష్యంగా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. వృద్ధులు, మహిళలు, కార్మికులు, ఆటో డ్రైవర్లకు ప్రత్యేక శ్రద్ధతో భోజనం వడ్డించడం పలువురిని ఆకట్టుకుంది.

200 వారాల సేవా యాత్ర హోప్ ఫౌండేషన్ ప్రారంభించినప్పటి నుంచి పేదలకు వివిధ రకాల సేవలను అందిస్తూ వస్తోంది. ముఖ్యంగా ప్రతి వారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు, రోజువారీ కూలీలకు, వృద్ధులకు, నిరుపేదలకు ఆహారాన్ని అందిస్తోంది. ఒకటి రెండు వారాలు కాకుండా వరుసగా 200 వారాల పాటు నిరంతరంగా అన్నదానం నిర్వహించడం ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. ప్రతి వారం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిర్వాహకులు, సభ్యులు, దాతలు, స్వచ్ఛంద సేవకులు చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. ఆకలితో ఎవరూ ఉండకూడదు ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఆకలితో ఎవరూ ఉండకూడదనే సంకల్పంతో 200 వారాల క్రితం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. నేడు అదే కార్యక్రమం 200వ వారానికి చేరుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. "ఆకలితో ఎవరూ ఉండకూడదనే సంకల్పంతో 200 వారాల క్రితం ప్రారంభించిన ఈ అన్నదాన యాత్ర నేడు 200 వారాలకు చేరడం చాలా సంతోషంగా ఉంది. ఇది మా ఒక్కరి విజయం కాదు. ప్రజలందరి సహకారం, దాతల ప్రోత్సాహం, ఫౌండేషన్ సభ్యులు, స్వచ్ఛంద సేవకుల కృషితోనే ఈ సేవా కార్యక్రమాన్ని ఇంతకాలం నిరంతరంగా కొనసాగించగలిగాం" అని కొండ విజయ్ కుమార్ అన్నారు. అన్నదానం చేయడం ద్వారా సమాజంలో సేవా భావాన్ని మరింత పెంపొందించాలన్నదే తమ ఉద్దేశమని తెలిపారు. ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం కంటే గొప్ప సేవ మరొకటి లేదన్నారు. భవిష్యత్‌లో కూడా ఇదే స్ఫూర్తితో అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.



సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం

హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానంతో పాటు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. అవసరమైన వారికి తమవంతు సహాయం అందించడం, పేదలకు అండగా నిలవడం, సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయడం వంటి కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ప్రజల సహకారం ఉన్నంతకాలం మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూతనివ్వడంతో పాటు, అవసరమైన సమయంలో వారికి అండగా నిలవడమే ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అభినందించిన ప్రజాప్రతినిధులు 200వ వారాల మహా అన్నదాన కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, వివిధ సామాజిక సంస్థల ప్రతినిధులు హాజరై హోప్ ఫౌండేషన్ సేవలను అభినందించారు. 200 వారాలుగా నిరంతరంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం సాధారణ విషయం కాదని, సేవా కార్యక్రమం పట్ల ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని వారు అన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా నిరుపేదలకు ఆహారం అందిస్తూ ఫౌండేషన్ చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సేవ చేయడం ద్వారా హోప్ ఫౌండేషన్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలకు ప్రజలు, దాతలు మరింతగా సహకరించాలని వారు కోరారు. సేవకుల కృషికి ప్రత్యేక ప్రశంసలు 200 వారాల పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహించడంలో ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు, దాతలు కీలక పాత్ర పోషించారు. ప్రతి వారం అన్నదానానికి అవసరమైన ఏర్పాట్లు చేయడం, ఆహారం సిద్ధం చేయించడం, వచ్చిన వారికి భోజనం వడ్డించడం, కార్యక్రమం అనంతరం పరిసరాలను శుభ్రపరచడం వంటి పనుల్లో స్వచ్ఛంద సేవకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 200వ వారం సందర్భంగా మరింత పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరవుతారని ముందుగానే అంచనా వేసి విస్తృత ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేలా సభ్యులు సమన్వయంతో పనిచేశారు. 'మానవ సేవే మాధవ సేవ'కు నిదర్శనం పేదలకు కడుపునిండా భోజనం అందించడం ద్వారా హోప్ ఫౌండేషన్ మరోసారి మానవ సేవే మాధవ సేవ అనే నినాదానికి అర్థం చేకూర్చిందని పలువురు పేర్కొన్నారు. 200 వారాలుగా కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం భవిష్యత్‌లో మరింత విస్తరించాలని స్థానికులు ఆకాంక్షించారు. అన్నదాన కార్యక్రమానికి హాజరైన పలువురు నిరుపేదలు, వృద్ధులు ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు ఆహారం అందిస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.200వ వారాల మహా అన్నదాన కార్యక్రమం విజయవంతం కావడంతో హోప్ ఫౌండేషన్ సభ్యులు, నిర్వాహకులు, వాలంటీర్లు ఆనందం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మరింత మంది నిరుపేదలకు సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, దాతలు, స్థానిక ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ- 2026లో నోటీసుల జారీ అనంతరం సంబంధిత ఓటర్ల నుండి స్వీకరిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి.

( సెప్టెంబర్-5 హంస కలంవార్త )

శనివారం జిల్లాలోని అంతాయిపల్లి, ఉప్పరపల్లి గ్రామంలోని పోలింగ్ స్టేషన్ లను ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ- 2026లో భాగంగా జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ--2026లో హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో మ్యాప్పింగ్ జరగకుండా ఉన్న ఓటర్లు మరియు ఓటర కార్డ్ లో ఉన్న వ్యత్యాసల ( అనిమల్స్) కేటగిరీల ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఓటర్లు అందిస్తున్న ధ్రువపత్రాల విచారణ వేగవంతం చేయాలని, అర్హత గల ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని తెలిపారు. జాబితాలో గల ఓటర్లు తమ వివరాలను సమర్పించేలా రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్ల ద్వారా చర్యలు తీసుకోవాలని, ఎస్.ఐ.ఆర్.--2026 ప్రక్రియను పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని తెలిపారు. కొత్తగా నమోదు చేసుకునే ఓటర్లు ఫారం --6, చిరునామా మార్పు కోసం ఫారం -- 7 , మరణించిన/శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలిపోయిన ఓటర్లు ఫారం -- 8 ఓటర్లకు అందచేసి, అవగాహన కల్పిస్తూ ఈ ప్రక్రియను తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ధ్రువపత్రాలను ధృవీకరించిన అనంతరము సంబందిత పత్రాలను అప్లోడ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ వెంకట రెడ్డి, ఏఈఆర్ఓ మధుసూదన్ రెడ్డి , బిఎల్ఓలు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం

( సెప్టెంబర్-5- హంస కలంవార్త )





ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ భక్తులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాదాపూర్: మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్‌లో శ్రీ సాయి హిల్స్ కాలనీలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి గౌరవ పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఆలయానికి విచ్చేసిన గాంధీ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. ఆధ్యాత్మికతతో పాటు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడంలో దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచే ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని సూచించారు. శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ.. శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. కాలనీవాసులంతా ఐకమత్యంతో ఆలయ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. ప్రతి సంవత్సరం వార్షికోత్సవ వేడుకలను మరింత ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, కాలనీ వాసులు ముఖ్య అతిథులను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బ్రిక్ శ్రీనివాస్, గుమ్మడి శ్రీనివాస్, చౌదరి, అనిల్ తదితరులతో పాటు శ్రీ సాయి హిల్స్ కాలనీ వాసులు, భక్తులు, ఆలయ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాజంలో గురువుల పాత్ర అనలేనిది

(సెప్టెంబర్-5- హంస కలంవార్త)




విద్యార్థులను తీర్చిదిద్ది భావి భారత పౌరులుగా తయారు చేసే శక్తి గురువులదే హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ చందానగర్: సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర ఎంతో కీలకమైనదని, విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దడంతో పాటు వారిని మంచి విలువలు కలిగిన భావి భారత పౌరులుగా తయారు చేసే గొప్ప బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గంగారాం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులను శాలువాలతో ఘనంగా సన్మానించి, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఒక విద్యార్థి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత కీలకమైన పాత్ర గురువుదేనని పేర్కొన్నారు. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడం మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత, మానవత్వం వంటి గొప్ప లక్షణాలను నేర్పించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందని, నేటి విద్యార్థులే రేపటి సమాజానికి నాయకత్వం వహిస్తారని తెలిపారు. విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి, వారిని సరైన మార్గంలో నడిపిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించేలా ప్రోత్సహించడం ఉపాధ్యాయుల బాధ్యత అని అన్నారు. ఒక మంచి గురువు చెప్పే మాట విద్యార్థి జీవితాన్ని పూర్తిగా మార్చగలదని, ఉపాధ్యాయులు విద్యార్థులకు జ్ఞానాన్ని అందించడంతో పాటు మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించేలా కృషి చేయాలని సూచించారు. సమాజ అభివృద్ధికి విద్య ఎంతో అవసరమని, ఆ విద్యను అందించే గురువులకు సమాజంలో ఎల్లప్పుడూ ప్రత్యేక గౌరవం ఉంటుందని కొండ విజయ్ కుమార్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తమను సన్మానించడం పట్ల హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం మరింత బాధ్యతతో పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుభాష్, ఉపాధ్యాయులు యూసుఫ్, ఎస్. బీమమ్మ, ఎంపీ విజయలక్ష్మి, ప్రీతి, కృష్ణవేణి, స్వప్న, రాధిక, శ్రావణి, కవిత, దయానంద్ తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది.

హంస కలం వార్త

## ఆచరణకు సాధ్యం కానీ హామీలతో యువతను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగతులుండవు : ఎమ్మెల్సీ , ఎమ్మెల్యే ...






( సెప్టెంబర్-5 హంస కలంవార్త )

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల దగా పాలనను నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు వారం రోజులపాటు నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో భాగంగా 4వ రోజు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువత, విద్యార్థి విభాగం నాయకులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణలో అధికారమే లక్ష్యంగా అడ్డగోలు హామీలతో యూత్ డిక్లరేషన్ పేరిట తెలంగాణ యువతను మోసం చేస్తూ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు అంటివి, జాబ్ క్యాలెండర్ అంటివి ఏమైంది...? 4000/- నిరుద్యోగ భృతి ఏమైంది....? కేసీఆర్ కి పదవులు ముఖ్యం కాదు.... రాజీనామాలు కొత్తకాదు....! తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో సార్లు పదవులను తృణప్రాయంగా వదిలేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత కేసీఆర్ . 420 హామీలు, ఆరు గ్యారెంటీలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, రాష్ట్ర రాజకీయాల్లో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్ష నేతను రాజీనామా చేయించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చిన వ్యక్తి రేవంత్ రెడ్డి మాత్రమే. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటై మూడేళ్లు కావస్తున్న ఉద్యోగ ప్రకటలను విడుదల చేయకుండా నిరుద్యోగ యువతను మోసం చేస్తుంది. ఇప్పటి వరకు చెడ్డీ గ్యాంగులనే చూశాం, కానీ నేడు కుత్బుల్లాపూర్ లో కొబ్బరి కాయల దొంగలు తయారయ్యాయి. అర్హత లేకున్నా కొబ్బరి కాయలు కొడుతూ చిల్లర చేష్టలు చేస్తున్నారు. కాలంతో పోటీ పడుతూ నేటితరం యువత ఉందని, కాంగ్రెస్ కల్లబొల్లి మాటలను నమ్మి 2023 ఎన్నికల్లో ఒకసారి మోసపోయారని, మరోమారు మోసపోయే స్థితిలో లేరని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి కర్రుకాచి వాత పెట్టడం ఖాయమన్నారు. ఉద్యోగ ప్రకటనలకై నిరుద్యోగ యువత రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తుంటే ప్రభుత్వం వారి గోసను అర్థం చేసుకోకుండా పోలీసులను అడ్డం పెట్టుకొని నిరుద్యోగులను అరెస్టులు చేస్తూ దమనకాండను కొనసాగిస్తుంది. జెన్ – జీ"లను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర యువత పుట్టగతులు లేకుండా వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు, యువకులు, మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

## జె ఎన్ టి యు హెచ్లో విద్యార్థులపై దాడులకు నిరసన

( సెప్టెంబర్-5 హంస కలంవార్త )



స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోరం (SPF) సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల డిమాండ్ జె ఎన్ టి యు హెచ్లో స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోరం సభ్యులు, అమాయక విద్యార్థుల పై చేసిన దాడులకు నిరసనగా ఆందోళన నిర్వహించడం జరిగింది. నిన్న స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోరం కు చెందిన కొందరు సభ్యులు మద్యం మత్తులో గూండాల మాదిరిగా విద్యార్థులపై దాడులకు పాల్పడ్డారని విద్యార్థులు ఆరోపించారు. గతంలో కూడా విద్యార్థులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేసిన కొందరిపై హాస్టల్, కాలేజీ నుంచి సస్పెన్షన్ చర్యలు తీసుకున్నప్పటికీ, అనంతరం మళ్లీ అదే విధంగా విద్యార్థులపై దాడులకు పాల్పడుతున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.వీరి కారణంగా ఎంతోమంది అమాయక విద్యార్థులు అనవసరంగా వివాదాల్లో, కేసుల్లో ఇరుక్కోవాల్సి వస్తోందని విద్యార్థులు తెలిపారు. ఇంత జరుగుతున్నప్పటికీ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ తగిన స్థాయిలో స్పందించకపోవడంపై విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు.విద్యార్థుల నిరసనపై జె ఎన్ టి యు హెచ్ రిజిస్ట్రార్ మరియు ప్రిన్సిపల్ వెంటనే స్పందించి విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను విన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోరం పేరుతో కొందరు వ్యక్తులు క్యాంపస్‌లో ప్రశాంతమైన వాతావరణాన్ని దెబ్బతీస్తూ, విద్యార్థుల మధ్య అనవసరమైన వివాదాలు సృష్టిస్తూ, మద్యం సేవించి విద్యార్థులపై విచక్షణారహితంగా దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి వ్యక్తులను కఠినంగా పరిగణించి, తక్షణమే క్యాంపస్ నుంచి బహిష్కరించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల డిమాండ్లపై స్పందించిన లి జె ఎన్ టి హెచ్ రిజిస్ట్రార్ జయ లక్ష్మి లి, ఘటనపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థుల భద్రత, క్యాంపస్‌లో ప్రశాంతమైన వాతావరణం, ప్రతిష్టను కాపాడేందుకు యూనివర్సిటీ యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను సత్కరించిన సైబరాబాద్ సీపీ









**గచ్చిబౌలిలో జెడ్ పీ హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం -- విద్యార్థులతో ముఖాముఖి**

( సెప్టెంబర్-5 హంస కలంవార్త )

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్, గచ్చిబౌలిలోని జెడ్ పీ హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించి, వారి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భం గా సీపీ మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరి జీవితంలో తన తల్లే తొలి గురువు" అని అన్నారు. తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఎంతో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. "విద్యార్థులు ఉన్నతమైన, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడమే ఉపాధ్యాయులకు మనం అందించే గొప్ప బహుమతి" అని అన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, రోడ్డు భద్రత, ట్రాఫిక్, మహిళల భద్రత, డ్రగ్స్ నివారణ, సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించడంలో ఉపాధ్యాయులు, పోలీసులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా సీపీ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి, వారి అభిప్రాయాలను తెలుసుకోవడంతో పాటు సమాజంలో ఎదురవుతున్న వివిధ సమస్యలపై అవగాహన కల్పించారు.ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థి జూడ్ ప్రశ్న విద్యార్థి జూడ్ ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించాలని కోరాడు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించేలా అవగాహన కల్పించాలని సీపీని కోరాడు. విద్యార్థి ప్రశ్నకు స్పందించిన సీపీ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు.

మహిళల భద్రతపై విద్యార్థిని ప్రశ్న

విద్యార్థిని స్నేహిత , మహిళలు, బాలికల భద్రత కోసం పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని సీపీని ప్రశ్నించగా, సీపీ బదులిస్తూ మహిళలు, బాలికల రక్షణ కోసం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో షీ టీమ్స్ నిరంతరం పనిచేస్తున్నాయని తెలిపారు. మహిళలు లేదా బాలికలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే డయల్ 100 లేదా 112 కి ఫోన్ చేసి పోలీసులను సంప్రదించాలని సూచించారు.

డ్రగ్స్ పై విద్యార్థులు ప్రశ్న

కొంతమంది విద్యార్థులు తమ పాఠశాలకు వచ్చే మార్గంలో కొందరు వ్యక్తులు డ్రగ్స్ సేవిస్తున్నట్లు కనిపిస్తున్నారని సీపీ దృష్టికి తీసుకువచ్చారు. సీపీ స్పందిస్తూ డ్రగ్స్ వినియోగం, విక్రయాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు ఇలాంటి కార్యకలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తాము డ్రగ్స్ కు దూరంగా ఉండటంతో పాటు తమ స్నేహితులను కూడా డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా ప్రోత్సహించాలని తెలిపారు. అదేవిధంగా, రోడ్డు దాటే సమయంలో ఏదైనా ఇబ్బంది ఎదురైతే సమీపంలో ఉన్న ట్రాఫిక్ పోలీసులను సంప్రదించి వారి సహాయం తీసుకోవాలని విద్యార్థినులకు సీపీ సూచించారు.

సైబర్ మోసాలపై విద్యార్థి నిఖిల్ ప్రశ్న

విద్యార్థి నిఖిల్ మాట్లాడుతూ ఒక రోజు గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి ఓటీపీ చెప్పాలని కోరగా, ఓటీపీ చెప్పిన వెంటనే తన ఖాతా నుంచి రూ.4,000 డెబిట్ అయ్యాయని సీపీ దృష్టికి తీసుకువచ్చాడు. ఇలాంటి మోసాల నుంచి ఎలా జాగ్రత్త పడాలని ప్రశ్నించాడు. స్పందించిన సీపీ గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీ, బ్యాంక్ వివరాలు, పిన్ లేదా ఇతర వ్యక్తిగత సమాచారాన్ని అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించకూడదని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా పోలీసులను సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులకు సత్కారంఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను సీపీ డా. ఎం. రమేష్ ఘనంగా సత్కరించారు. హెచ్ ఎమ్ రెహానా బేగం, ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు మునీర్ అహ్మద్ ను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ



కార్యక్రమంలో కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, మాదాపూర్ ఏసీపీ శ్రీధర్ రాయదుర్గం ఎస్ హెచ్ ఓ భూపతి, పోలీసు అధికారులు, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




Edited, Printed,Published and Owned by **V. Madhusudan chary** , Lake view krishna residency.Flat no 102.Road no 4 Jaya nagarNear Ganesh Mandapam Kukatpally Telangana 500072, Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, **PRGI TGTEL/26/A3129** Cell.No 9966555449